క్లుప్తంగా

హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరం ప్రారంభం

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి గ్రామ జెడ్పీ హైస్కూల్‌లో జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆ పాఠశాల హెచ్ఎం కర్ర వీరారెడ్డి, హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30 వతేదీ వరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్ర 5 గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లగిశెట్టి సత్యనారాయణ, కుంచెం నగేష్, పాల్గొన్నారు.

డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శంకర్

శాలిగౌరారం: శాలిగౌరారం స్వయంకృషి డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం మండల కేంద్రంలో జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బొడ్డు శంకర్, ఉపాధ్యక్షుడిగా టేకుల వెంకన్న, కార్యదర్శిగా చిందాల బీరప్ప, సహాయ కార్యదర్శి జంపాల నరేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సైదులు, ప్రచార కార్యదర్శి నిమ్మల శంకర్, కోశాధికారి సింగరి శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికచేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రానికి చెందిన చెరుకుపల్లి శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో శ్రీకాంత్‌తో కలిసి తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుకున్న 2010–11 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు బుధవారం శ్రీకాంత్ భార్య సుమలతకు రూ. 45 వేల ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న గడ్డం అనూప్‌రెడ్డి

కనగల్: మండల పరిధిలోని శాబ్దుల్లాపురం మాజీ సర్పంచ్ దాసిరెడ్డి జ్యోతిరవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ దానరి వెంకన్న బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కారింగు యాదయ్య, గుత్తా కృష్ణారెడ్డి, కారింగు సురేష్, తంగిరాల ముత్తయ్య, కొప్పుల యాదగిరిరెడ్డి, కొప్పుల దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పల్లపు బుద్ధుడు, పోలగోని స్వామి, జన్నపాల శ్రీను, నడింపల్లి గోపాల్, రూపని యాదయ్య, పాకాల దినేష్ తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత


బాధితుడిని పరామర్శిస్తున్న గంగాధర్‌రావు

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను బీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పైళ్ల ఎర్ర లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేలు, గాయపడిన కందికంటి యల్లమ్మకు రూ.5 వేలు అందేజేశారు. బైక్ ప్రమాదంలో గాయపడిన రాచమళ్ల కృష్ణకు రూ.5 వేల చొప్పున అందజేశారు. ఆయన వెంట నాయకులు గొడ్డేటి సైదులు, పెరుమాళ్ల నాగయ్య, బొల్లేద్దు లక్ష్మయ్య, గాదరి రాఘవులు, కందికంటి లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'చామల' గెలుపుతోనే భువనగిరి అభివృద్ధి

మర్రిగూడ: భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుతోనే భువనగిరి అభివృద్ధి సాధ్యమని మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. మాజీ సర్పంచ్ మాస నీలిమాచంద్రశేఖర్, పానుగోటి శేఖర్, పంతంగి సుధాకర్, వెంకటంపేట చంద్రయ్య, పగడాల అంజయ్య, ఎడ్ల ముత్తయ్య, సిలివేరు చంద్రయ్య, వంపు యాదయ్య, లక్ష్మయ్య, పగడాల యాదయ్య, మల్లేష్, వట్టిముక్కుల దేవేందర్, వెంకటేష్, చరణ్ పాల్గొన్నారు.

వాడవాడలా మేడే వేడుకలు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు సంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు.

– సాక్షి నెట్‌వర్క్


నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నల్లగొండ టౌన్ : బైక్ ర్యాలీలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు


నకిరేకల్ : రిక్షా తొక్కుతున్న ఎమ్మెల్యే వీరేశం


కట్టంగూర్‌లో..


నాంపల్లిలో..


కేతేపల్లి : వేడుకల్లో పాల్గొన్న సీపీఎం నాయకులు


నల్లగొండ టౌన్ : జెండా ఎగురవేస్తున్న నెల్లికంటి సత్యం


నల్లగొండ టూటౌన్ : జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల


చండూరులో..


మర్రిగూడలో..


కనగల్ మండల కేంద్రంలో..


శాలిగౌరారం: సీపీఎం కార్యాలయం వద్ద..


నార్కట్‌పల్లిలో..


చిట్యాల: మేడే వేడుకల్లో పాల్గొన్న విద్యుత్ సిబ్బంది


మునుగోడులో..


తిప్పర్తిలో జెండా ఎగురవేస్తున్న సీపీఎం నాయకులు

రేపు హరీశ్‌రావు రాక

నల్లగొండ టూటౌన్ : మాజీమంత్రి హరీశ్‌రావు ఈ నెల 3వ తేదీన జిల్లా కేంద్రానికి రానున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం తెలిపారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా నల్లగొండ పట్టణంలో 3వ తేదీన సాయంత్రం నిర్వహించనున్న రోడ్ షోలో హరీశ్‌రావు పాల్గొననున్నారు. ఎన్జీ కాలేజీ నుంచి పెద్ద గడియారం సెంటర్ వరకు రోడ్‌షో నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

స్థలం పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేలు

నల్లగొండ టూటౌన్: ఈ నెల 3వ తేదీన మాజీ మంత్రి హరీశ్‌రావు పర్యటన నేపథ్యంలో బుధవారం రాత్రి మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్ కుమార్ పెద్ద గడియారం సెంటర్లో స్థలం పరిశీలించారు. కార్యక్రమంలో ఒంటెద్దు నరసింహారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సైదిరెడ్డి, జమాల్ ఖాద్రి, వట్టిపల్లి శ్రీనివాస్, గంజి రాజేందర్ పాల్గొన్నారు.

మట్టి తరలింపుపై ఫిర్యాదు

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంలోని అప్పాజీపేట కాకి చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలింపును అడ్డుకున్నామని ఇరిగేషన్ శాఖ డీఈఈ సతీష్ చంద్రయాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 29న సాక్షిలో ప్రచురితమైన కథనానికి స్పందించి చెరువును అధికారులతో కలిసి పరిశీలించామన్నారు. మట్టి తవ్వకాలను అడ్డుకుని రూరల్ ఎస్ఐ, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. రైతులు, ఇతరులెవరైనా అనుమతి తీసుకున్న తర్వాత మట్టిని తీసుకోవాలన్నారు. దోమలపల్లి, అప్పాజీపేట రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్ శాఖా పరంగా ఎలాంటి అనుమతి తీసుకోలేదని తెలిపారు.

గుత్తా అమిత్‌కు సన్మానం

కనగల్: బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన గుత్తా అమిత్‌రెడ్డిని నల్లగొండ పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం దర్వేశిపురం ఆలయ మాజీ చైర్మన్ కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, చిలకరాజు శ్రీనివాస్ సన్మానించారు. గుత్తా అమిత్ భవిష్యత్‌లో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

విద్యార్థి దశలో క్రీడలు కీలకం

రామగిరి(నల్లగొండ): విద్యార్థి దశలో క్రీడలు కీలకమని జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు పీజే ప్రసాద్ అన్నారు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో తిప్పర్తి మండల కేంద్రంలోని ఉచిత వేసవి శిక్షణశిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. టీడబ్ల్యూజే ఐజేయు తిప్పర్తి మండల అధ్యక్షులు బద్దం జానయ్య, హాకీ కోచ్ అక్బర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్

నకిరేకల్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. నకిరేకల్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా దేవుళ్ల మీద ఒట్టు పెట్టి ఎన్నికల ప్రచారంలో చెబితే రైతులు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. భువనగిరి నుంచి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రాపోలు రఘునందన్, మాచర్ల సైదులు, నకిరేకంటి మొగులయ్య, మైల నర్సింహ, మండల వెంకన్న, పట్టణ మండల అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్, యానాల శ్రీనివాస్‌రెడ్డి, గుడుగుంట్ల సాయన్న, గర్రె మురళి, పందాల సైదులు, పందాల వసంత, కొండేటి శ్రీను, చెవుగోని నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ : రోడ్ షోలో మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యం

కేతేపల్లి: బీజేపీతోనే కేంద్రంలో సుస్థిర పాలన సాధ్యమవుతుందని భువనగిరి ఎపార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి కేతేపల్లిలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. తనను గెలిపిస్తే ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ఈప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, మండల అధ్యక్షుడు రాచకొండ గోపి, తాడోజు నర్సింహాచారి, చెరుకు రోషయ్య, సమ్మెట విజయలక్ష్మి, జానయ్య ఎ.శేఖర్, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాచాటాలి


మాట్లాడుతున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

శాలిగౌరారం: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీకి చెందిన ప్రతీఒక్కరూ తీవ్రంగా శ్రమించి సత్తాచాటాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్‌పార్టీతో అనేక ప్రయోజనాలు పొందిన నాయకులు అధికార మార్పిడి జరగగానే పార్టీని వీడడం అత్యంత హేయమైనచర్య అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటాన్నారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సమష్టిగా ముందుకు సాగుదామన్నారు. సమావేశంలో గుజ్జ యుగంధర్‌రావు, రఘునందన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్ ఎంపీపీ కందుల అనిత, పార్టీ నాయకులు చాడ హతీష్‌రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనువాసులు, మామిడి సర్వయ్య, జేరిపోతుల చంద్రమౌళి, గుజిలాల్ శేఖర్‌బాబు, దాసరి నతానియేల్, దుబ్బ వెంకన్న పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

మునుగోడు: రాష్ట్రంలోని పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టేలా ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత అన్నారు. బుధవారం మునుగోడులోని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నారబోయిన రవిముదిరాజ్, మునుగోడు మండల ఇన్‌చార్జ్ కొలను రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పోలగోని సత్యం, వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, అనంత స్వామి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కైలాస్ నేత

ఇష్టానుసారంగా చెరువు మట్టి తవ్వకం

- రైతుల పేరు చెప్పి తరలింపు
- సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు


సోమరాజు చెరువులో ట్రాక్టర్లలో మట్టిని తోడుతున్న జేసీబీలు

రామగిరి(నల్లగొండ): సంబంధిత శాఖ అధికారుల నుంచి అనుమతులు పొందకుండానే కొందరు వ్యాపారులు ఇష్టానుసారంగా చెరువు మట్టిని తరలిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే రైతుల పొలాలకు మట్టిని తరలిస్తున్నామని బదులిస్తున్నారు. తిప్పర్తి మండలంలోని తిప్పర్తి, మర్రిగూడ గ్రామాలను ఆనుకుని ఉన్న సోమరాజు చెరువు మట్టిని 20 రోజులుగా విచ్చలవిడిగా టిప్పర్లు, ట్రాక్టర్ల సహాయంతో ఇటుక బట్టీలకు, ప్లాట్ల నిర్మాణాలకు, రోడ్డు పనులకు కొందరు వ్యాపారులు తరలించి డబ్బులు వెనకేసుకుంటున్నారు. కొంతమంది ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టి వ్యాపారులకు అధికారులకు మధ్య ఏదైనా ఒప్పందం కుదిరిందా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

పది ఫీట్లకు పైగా తవ్వకం..

చెరువు మట్టిని రైతులు తోలుకునేందుకు ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించింది. అధికారుల అనుమతితో చెరువులో ఒండ్రు మట్టిని రెండు ఫీట్ల వరకు తవ్వకుని పొలాలకు తరలించుకోవాలి. కానీ నిబంధలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యాపారులు పది ఫీట్లకు పైగా చెరువులో గాతులు తవ్వి మట్టిని తరలిస్తున్నారు. ఎవరైనా వచ్చి అడిగితే రైతుల పొలాలకు మట్టిని తరలిస్తున్నామని చెబుతున్నారు. మట్టి అవసరం ఉన్న వారిని గుర్తించి దూరాన్ని బట్టి రేటు ఫిక్స్ చేస్తున్నారు.

ఇష్టానుసారంగా తవ్వకాలు..

జేసీబీల సహాయంతో చెరువులో గాతులు తవ్వి పదుల సంఖ్యలో టిప్పర్లు, ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తరలిస్తున్నారు. నిత్యం టిప్పర్లు, ట్రాక్టర్లు తిరగడం వల్ల దుమ్ము ధూళితో రోడ్డుపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

నీరు నిల్వ ఉండే పరిస్థితి ఉండదు

ప్రస్తుతం చెరువు పూర్తిగా ఎండిపోవడంతో చెరువులో ఇష్టానుసారంగా గుంతలు తవ్వి మట్టిని తరలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా లోతుగా చెరువులో గుంతలు తవ్వడం వల్ల చెరువులో నీరు నిల్వ ఉండే పరిస్థితి ఉండదు. చెరువులో ఎక్కడ గుంతలు ఉన్నాయో అర్థం కాదు. మత్స్య సొసైటీ సభ్యులు చేపలు పట్టాలన్నా ఇబ్బంది పడాల్సి వస్తుంది. పశువులు నీళ్లకు వెళ్లి ఆ గుంతల్లో పడే ప్రమాదం కూడా ఉంది. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి చెరువు మట్టి తవ్వకాలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

అనుమతులు ఇవ్వలేదు

సోమరాజు చెరువు నుంచి మట్టి తోలేందుకు ఎవరికీ అనుమతి ఇవ్వలేదు. మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని రెండు రోజుల క్రితం నా దృష్టికి వచ్చింది. సిబ్బందితో కలిసి చెరువు వద్దకు వెళ్లగా అప్పటికే సమాచారం తెలియడంతో వెళ్లిపోయారు. రోజూ మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు మాకు తెలియదు. సిబ్బందిని పంపించి వెంటనే మట్టి తవ్వకాలను నిలిపివేస్తాం.

–శివరామ్, ఇరిగేషన్ ఏఈఈ

అధికారులకు సమాచారం ఇచ్చాం



చెరువులో మట్టి తవ్వుతున్నట్లు 15 రోజుల క్రితం ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశా. అయినా అధికారులు పట్టించుకోలేదు. ఇష్టానుసారంగా జేసీబీల సహాయంతో చెరువులో తవ్వుతున్నారు. మట్టిని అక్రమంగా ప్రైవేటు పనులకు తరలిస్తున్నారు. అనధికారంగా మట్టిని తరలించే వారిపై చర్యలు తీసుకోవాలి.

–కె.నర్సింహారెడ్డి, జంగారెడ్డిగూడెం

న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తాం

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

రామగిరి(నల్లగొండ): న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తామని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని న్యాయవాదులను కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురిగిరి వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, నాంపల్లి నర్సింహ, భాగ్య, ప్రమీల, లలిత, ప్రీతిప్రశాంత్, లింగాచారి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై ప్రజలకున్న నమ్మకాన్ని నిలబెడతాం

కేతేపల్లి: లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, కాంగ్రెస్ పార్టీపై ప్రజలకున్న నమ్మకాన్ని నిలబెడతామని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీని కచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఎస్.మంగమ్మ, ఎస్‌కే.లతీఫ్, జటంగి సైదులు, బయ్య ముత్తయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి

అశ్రిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి


నివాళులర్పిస్తున్న ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు

శాలిగౌరారం: నకిరేకల్‌లోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూ ఆకస్మికంగా మరణించిన అడ్లూరు గ్రామానికి చెందిన బోడ అశ్రిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం శాలిగౌరారం మండలంలోని అడ్లూరు గ్రామంలో అశ్రిత కుటుంబాన్ని ఫెడరేషన్ నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా అశ్రిత చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతినిధులు ప్రభాత్, అంజి, రవి, శ్రీను పాల్గొన్నారు.